క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ ఇంటింటా ప్రచారం



మాకవరపాలెంలో ప్రచారం చేస్తున్న శ్రీనివాస్, సర్వేశ్వరరావు

మాకవరపాలెం: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పెట్ల ఉమాశంకర్‌గణేష్, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు గెలిపించాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రుత్తల శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యుడు సర్వేశ్వరరావు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆదివారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం చేశారు. పార్టీ గుర్తులతో కూడిన బ్రోచర్లను పంపిణీ చేస్తూ ఓట్లు అభ్యర్థించారు.

పేదలకు అండగా ఉండేది జగనే



బంగారమ్మపాలెం గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులతో ఎంపీ గొల్ల బాబూరావు

ఎస్.రాయవరం : ప్రతి ఇంటికి జగనన్న పథకాలు వచ్చాయి. మరళా సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి గెలిస్తే మరింత సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని రాజ్యసభ ఎంపీ గొల్ల బాబూరావు ఎన్నికల ప్రచారం చేశారు. బంగారమ్మపాలెం గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులుకు మద్దతుగా ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తూ ఎన్నికల ప్రచారం చేశారు. ఎంపీగా బాధ్యతలు చేపట్టిన గొల్ల బాబూరావు తొలిసారిగా గ్రామానికి రావడంతో స్థానిక నేతలు ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడికి అండగా నిలబడిన వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని, దళిత వర్గానికి చెందిన తనను రాజ్యసభకు పంపడమే నిదర్శన మన్నారు. బంగారమ్మపాలెంలో ఉన్న ఎస్ఏవోబీ సమస్య రాజ్యసభలో లేవనెత్తి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పలువురు మహిళలతో కలిసి ప్రచారం చేస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి కంబాల జోగులును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు, పార్టీ నాయకులు శ్రీపతిరాజు, నాగరాజు , కోదండ, రాజారావు, సర్పంచ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తరలివెళ్లిన యాదవసైన్యం



సన్యాసిరాజుపాలెం నుంచి నక్కపల్లికి తరలివెళుతున్న యాదవులు

కోటవురట్ల: నక్కపల్లిలో జరిగిన యాదవ మహా ఆత్మీయ సమ్మేళనానికి మండలం నుంచి భారీగా యాదవులు తరలివెళ్లారు. సన్యాసిరాజుపాలెం, లింగాపురం, కోటవురట్ల, రాజుపేట, రామన్నపాలెం, కైలాసపట్నం, గొట్టివాడ, రామచంద్రపాలెం, గూడెపులోవ, ములగల్లోవ, రామచంద్రపాలెం తదితర గ్రామాల నుంచి సుమారు 50 ఆటోలలో తరలివెళ్లారు. తమ మద్దతు వైఎస్సార్‌సీపీకేనని, మళ్లీ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకుంటామని స్పష్టం చేశారు.

నేడు మండలంలో ఎమ్మెల్యే గణేష్ ప్రచారం

నాతవరం: మండలంలో సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ ఎన్నికలు ప్రచారం నిర్వహిస్తారని మండల పార్టీ అధ్యక్షుడు లగుడు నాగేశ్వరరావు తెలిపారు. ముందుగా గంటావారి కొత్తగూడెంలో ప్రారంభించి కురువాడ, మాధవ నగరం, వల్సంపేట, ఉటమల్ల తాళ్లపాలెం, కొత్త ఎల్లవరం, మర్రిపాలెం, వెన్నలపాలెం, డి.యర్రవరం, జిల్లేడుపూడి చెర్లోపాలెం గ్రామాల్లో పర్యటించి ప్రచారం ముగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

సరుగుడు జలపాతం వద్ద సండే సందడి



జలపాతంలో సందర్శకుల కేరింతలు

నాతవరం : సరుగుడు జలపాతం వద్ద ఆదివారం సందర్శకులతో సందడి నెలకొంది. నీటిలో జలకాలాడేందుకు సందర్శకులు పోటీ పడ్డారు. సెలవులు కావడంతో అధిక సంఖ్యలో విద్యార్థులు జలపాతం చూసేందుకు వస్తున్నారు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
7331100207, 7997958344
సాక్షి

పత్తా లేని టీడీపీ..జనంలో వైఎస్సార్‌సీపీ

రాష్ట్ర చరిత్రలోఎన్నడూ లేని విధంగా వైఎస్సార్‌సీపీకి చెందిన ప్రజాప్రతినిధులు ఐదేళ్లుగా ప్రజలతోనే మమేకం అవుతున్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు మండల స్థాయి అధికారులతో కలిసి గ్రామాల్లో రెండేళ్ల నుంచి ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యలు స్వయంగా తెలుసుకోవడం రాష్ట్ర చరిత్రలో ఇదే ప్రథమం. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరు తెన్నులు తెలుసుకుంటూ సమస్యల పరిష్కారానికి జగనన్న ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.

- ఐదేళ్ల ప్రయాణంలో నియోజకవర్గంలో గడప గడపకూ వైఎస్సార్‌సీపీ
- సామాజిక అవసరాలు గుర్తించి నిధుల కేటాయింపు
- నాలుగేళ్లుగా పత్తా లేని టీడీపీ నాయకులు
- ముఖం చాటేసిన మాజీ ఎమ్మెల్యే అనిత
- ఎన్నికలు రావడంతో ఇపుడు ఓట్ల కోసం పాట్లు



మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా నక్కపల్లిలో పాల్గొన్న ఎంపీ, పార్టీ ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్ వైవీ సుబ్బారెడ్డి

నియోజకవర్గం: పాయకరావుపేట

మండలాలు సంఖ్య 4 (పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్.రాయవరం, కోటవురట్ల)	
మొత్తం పంచాయతీలు : 110	మొత్తం సచివాలయాలు 90
మొత్తం గ్రామాలు (శివారు గ్రామాలతో కలిపి) 179	

వైఎస్సార్‌సీపీ చేపట్టిన కార్యక్రమాలు

- కరోనా సంక్షోభంలో సామాజిక సేవలు
- గడప గడపకూ మన ప్రభుత్వం
- మా నమ్మకం నువ్వే జగనన్న
- వై ఏపీ నీడ్స్ జగన్

వైఎస్సార్‌సీపీ : ఐదేళ్లుగా ప్రజల్లోనే...

గడప గడపకు ప్రభుత్వంలో సందర్శించిన గ్రామాలు 160	గడప గడపకు ప్రభుత్వంలో సందర్శించిన గ్రామాలు 160
మమేకమైన గడపలు : 16వేలు	జీజీఎంపీ ద్వారా కేటాయించిన నిధులు : రూ.15.20కోట్లు


నక్కపల్లి : ప్రతి కుటుంబానికి ఏ పథకం ద్వారా ఎంత మేర లబ్ధి కలిగిందనే వివరాలను తెలియజేస్తూ ఇంకా ఏమైనా లోటుపాట్లు ఉంటే వెంటనే అందుబాటులో ఉన్న అధికారుల ద్వారా పరిష్కరించిన ఘనత జగనన్న ప్రభుత్వానికే దక్కుతుంది. 2022 మే 11వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న సర్కారు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించింది. స్థానిక ఎమ్మెల్యే, సమన్వయకర్త ఇతర ప్రజాప్రతినిధులంతా ఒక్కో సచివాలయం పరిధిలో ఉన్న అన్ని గడపలను సందర్శించి ప్రజల కష్టసుఖాలను స్వయంగా తెలుసుకోవాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న అమ్మ ఒడి, రైతుభరోసా, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా, ఇళ్ల స్థలాలు, ఇళ్లు, జగనన్న విద్యాదీవెన, జగనన్న విద్యాకానుక, విద్యావసతి, డ్వాక్రారుణమాఫీ, సున్నావడ్డీ, కాపునేస్తం , వాహనమిత్ర నేతన్న నేస్తం వంటి పథకాలు అందుతున్నాయా లేదా అనేది పర్యవేక్షించాలని ఆదేశించింది. దీంతో ఎమ్మెల్యేలంతా ఒక్కో సచివాలయం పరిధిలో మూడు నుంచి నాలుగు రోజుల పాటు అన్ని గడపలను జల్లెడ పట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి వారికి అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించడంతోపాటు లోటుపాట్లను తెలుసుకున్నారు. ఏడాది పాటు ఈ కార్యక్రమం నిరాటంకంగా దిగ్విజయంగా కొనసాగింది. ప్రజలనుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో గుర్తించిన సామాజిక అవసరాలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతి సచివాలయానికి రూ.20 లక్షలు కేటాయించింది. ప్రభుత్వం కేటాయించిన నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రెయిన్‌లు, తాగునీటి పథకాలు ఏర్పాటు చేశారు. అత్యవసర పనుల కోసం ఈ నిధులు ఖర్చు చేశారు. ఈ కార్యక్రమం అనంతరం 2023 నవంబరు 9 నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 'మా నమ్మకం నువ్వే జగనన్న, వై ఏపీ నీడ్స్ జగన్, 'రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే..' అనే మరో బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా మరో నాలుగు నెలల పాటు వైఎస్సార్‌సీపీ శ్రేణులంతా ప్రజల్లోనే ఉన్నారు. కరోనా సంక్షోభంలో కూడా వైఎస్సార్‌సీపీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు ప్రజాసేవలోనే ఉంటూ ప్రజలతోనే మమేకమయ్యారు.



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సారిపల్లిపాలెంలో పూరి గుడిసెలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బాబూరావు



చినరామభద్రపురంలో వికలాంగుడి సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బాబూరావు



గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో చిన రామభద్రపురంలో నిర్మించిన సీసీరోడ్డు

నాలుగేళ్లుగా పత్తా లేని మాజీ ఎమ్మెల్యే అనిత

ఈ నియోజకవర్గంలో 2019 ఎన్నికల్లో ఓటమి పాలయిన తెలుగు దేశం పార్టీ నాయకులు తర్వాత నాలుగేళ్ల పాటు కనుమరుగయ్యారు. ప్రస్తుతం నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వంగలపూడి అనిత నాలుగేళ్లపాటు నియోజకవర్గానికి ముఖం చాటేశారు. గత ఎన్నికల్లో ఈ నియోజకవర్గం నుంచి కేజీహెచ్ ఆర్ఎంవో డాక్టర్ బంగారయ్య టీడీపీ తరపున పోటీ చేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి గొల్ల బాబూరావు చేతిలో ఓటమి పాలయ్యారు. 2014లో ఇక్కడ ఎమ్మెల్యేగా పనిచేసిన వంగల పూడి అనితకు 2019లో ఇక్కడ టికెట్ నిరాకరించడంతో పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు నుంచి పోటీ చేసి ఓటమి చెందారు. దీంతో ఆమె నియోజకవర్గానికి రావడం మానేశారు. గత ఎన్నికల్లో ఓటమి చెందిన బంగారయ్య ఏడాది తిరక్కుండానే వైఎస్సార్‌సీపీలో చేరిపోయారు. పోటీ చేసిన అభ్యర్థి పార్టీ మారడం, గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన అనిత నియోజకవర్గానికి దూరం కావడంతో పార్టీ కేడర్ కూడా కార్యకర్తలను, ప్రజల కష్టసుఖాలను గాలికొదిలేశారు. దాదాపు మూడేళ్ల పాటు ఆపార్టీ నాయకులెవరూ ప్రజల ముఖం చూడలేదు.

కరోనా సంక్షోభంలో ప్రజలను పట్టించుకోని ప్రతిపక్షాలు

2020లో కరోనా విలయ తాండవం చేసిన సమయంలో కూడా తెలుగుదేశం పార్టీ నాయకులు పత్తా లేకుండా పోయారు. అంతకుముందు ఐదేళ్ల పాటు ఎమ్మెల్యేగా పనిచేసిన అనిత సైతం సంక్షోభ సమయంలో ప్రజలకు ముఖం చాటేశారు. 2023లో వంగలపూడి అనిత మళ్లీ నియోజకవర్గం బాటపట్టారు. తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలిగా నియమితులైన తర్వాత నియోజకవర్గంలో పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థి ఎవరూ లేకపోవడంతో అధిష్టానం ఆమెను నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమించింది, తాజాగా ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించింది. అయితే ఆరుమాసాల నుంచి బాబు ష్యూరిటీ, భవిష్యత్తు గ్యారంటీ పేరుతో అక్కడక్కడ గ్రామాల్లో పర్యటిస్తూ తూతూ మంత్రంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కరోనా విలయ తాండవం చేస్తున్న సమయంలో ఎక్కడ పత్తాలేని టీడీపీ నాయకులు ఇప్పుడు తగుదునమ్మా అంటూ తమ పార్టీకి ఓటేయాలంటూ గ్రామాల్లో తిరగడం పట్ల ప్రజలు ఆగ్రహంతో రగిలిపోతున్నారు. నాలుగేళ్ల పాటు ప్రజలు ఏ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాలన ఎలా ఉంది అనే విషయాన్ని పట్టించుకున్న దాఖలాలు లేవని తీరా ఎన్నికలు సమీపిస్తుండటంతో ఓట్ల కోసం వేట ప్రారంభించారంటూ దుమ్మెత్తి పోస్తున్నారు. వలంటీరు, గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా అన్ని పనులు గ్రామాలోనే జరిగేలా జగనన్న ప్రభుత్వం పాలన సాగిస్తోందని, నవరత్నాల పేరుతో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్ని జగనన్న సర్కారు నెరవేర్చిందని, మళ్లీ ఈ దఫా కూడా జగనన్ననే ముఖ్యమంత్రిని చేసుకుంటామంటూ ప్రజలు ముక్తకంఠంతో చెబుతున్నారు.

నాలుగేళ్లలో టీడీపీ తీరు..

- కరోనా సంక్షోభంలో పత్తా లేని నాయకులు
- మాజీ ఎమ్మెల్యే అనిత సైతం నియోజకవర్గానికి దూరంగానే
- గత ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసిన బంగారయ్య వైఎస్సార్‌సీపీలో చేరిక దీంతో నియోజకవర్గంలో ఉనికి లేని టీడీపీ
- బాబు ష్యూరిటీ, భవిష్యత్తు గ్యారంటీ పేరిట తూతూ మంత్రంగా అనిత కార్యక్రమాలు



గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో వృద్ధుడిని పలకరిస్తున్న గొల్ల బాబూరావు

మేనిఫెస్టోను ఐదేళ్లు నిరాటంకంగా అమలు చేస్తాం

నక్కపల్లి: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టో పవిత్రగ్రంథం లాంటిదని, దీంట్లో ప్రకటించిన హామీలన్నీ ఐదేళ్లపాటు నిరాటంకంగా అమలు చేస్తామని పాయకరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత మేనిఫెస్టో ఇప్పటికీ పార్టీ వెబ్‌సైట్‌లో ఉందన్నారు. గతంలో ఇచ్చిన హామీలు 98 శాతం నెరవేర్చామన్నారు. కాదని నిరూపించే దమ్ము ఎవరికీ లేదన్నారు. నవరత్నాలను కొనసాగిస్తూనే కొన్ని పథకాలకు మెరుగులు దిద్ది మరో ఐదేళ్లపాటు నిరాటంకంగా కొనసాగిస్తానని జగనన్న ప్రకటించారన్నారు. జగనన్న బడ్జెట్‌కు లోబడే అమలు చేసే సంక్షేమ పథకాలను మేనిఫేస్టోలో చేర్చారన్నారు. రాష్ట్ర బడ్జెట్‌కు మించిపోయిన ఆరు హామీలను ఇచ్చిన చంద్రబాబు వాటికి నిధులు ఎక్కడ నుంచి తెస్తాడో సమాధానం చెప్పాలన్నారు. టీడీపీవి సూపర్ సిక్స్ కావని, అవి ప్రజలకు పెట్టే ఆరు టోపీలన్నారు. దమ్ముంటే 2014, 19 మేనిఫెస్టోలను ఆ పార్టీ బయట పెట్టి వాటిలో ఎన్ని నెరవేర్చారో బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు శీరం నర్సింహమూర్తి పాల్గొన్నారు.



విలేకర్లతో మాట్లాడుతున్న కంబాల జోగులు

మేమంతా జగన్ 'ఫ్యాన్స్'

- మత్స్యకార గ్రామాల్లో హోరెత్తిన ప్రచారం
- కంబాల జోగులుకు హారతులు పట్టిన జనం



ఎన్నికల ప్రచారంలో మత్స్యకారులతో కలిసి వల అల్లుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు



ప్రచారానికి విచ్చేసిన కంబాల జోగులుకు స్వాగతం పలుకుతున్న రేవు,కొత్త రేవుపోలవరం గ్రామస్తులు

ఎస్.రాయవరం : వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో విడుదలైన తరువాత తొలుతగా మత్స్యకార గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన వచ్చింది. బంగారమ్మపాలెం గ్రామంలోనికి ఎమ్మెల్యే అభ్యర్థి అడుగుపెట్టగానే మహిళలు హారతులు పట్టేందుకు పోటీపడ్డారు. అమ్మా, అక్కా , చెల్లీ తమ్ముడు అంటూ ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని వెళ్లగా మేమంతా జగన్‌బాబు మనుషులం జగన్‌మోహన్‌రెడ్డి మా గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. మాగుర్తు ఎప్పుడూ ఫ్యాను గుర్తేనని చెప్పారు. దీంతో మహిళల ఆనందాన్ని చూసి కంబాల జోగులు మండుటెండని సైతం లెక్కచేయకుండా ప్రచారాన్ని హోరెత్తించారు. రేవుపోలవరం , కొత్త రేవు పోలవరం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రెండు గ్రామాల ప్రజలు వైఎస్సార్‌సీపీ శ్రేణులు గ్రామ ముఖద్వారం వద్దకు వచ్చి ఘన స్వాగతం పలికారు. పూలవర్షం కురిసి హారతి ఇచ్చి ప్రచారానికి తీసుకువచ్చారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో మండుటెండలో మహిళలు ఎమ్మెల్యే అభ్యర్థి వెంట ప్రచారంలో పాల్గొన్నారు. సాయంత్రం మేజర్ గ్రామ పంచాయతీ దార్లపూడి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అంతకుముందు శివారు గ్రామాలైన కాపుల వాతాడ, చినఉప్పలం, సాల్ట్ కాలనీ గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొలిశెట్టి గోవిందరావు, జిల్లా కమిటీ కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ కంబాల సందీప్, మాజీ ఎంపీపీ బొలిశెట్టి శారదాకుమారి, జెడ్పీటీసీ కాకర దేవి, సర్పంచ్‌లు మైలపల్లి శ్రీనివాసరావు, మల్లే లోవరాజు, చోడిపల్లి గోవిందు, వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీపతిరాజు, చోడిపల్లి కోదండ, మైలపల్లి రాజారావు, నాగరాజు, అడవిరాజు, జగ్గ, చోడిపల్లి వెంకటరమణ, మల్లికార్జున, అప్పలరాజు, గనగళ్ల రాజేష్, మధువర్మ, కోరెడ్డి సుబ్బారావు, గరగా శ్రీను పాల్గొన్నారు.

'ముస్లింలంతా వైఎస్సార్‌సీపీ వైపే'



బోదిగల్లంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి జోగులు

నక్కపల్లి: ముస్లిం మైనార్టీలంతా వైఎస్సార్‌సీపీ వైపే ఉన్నారని, దివంగత నేత వైఎస్సార్ హయాంలో వారికి చేసిన మేలు వెల కట్టలేనిదని ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు అన్నారు. ఆదివారం ఆయన పెదబోదిగల్లం, రామకృష్ణాపురం , అప్పల పాయకరావుపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత వైఎస్సార్‌దేనన్నారు. జగనన్న కూడా తండ్రిబాటలో నడుస్తూ ముస్లింలను అక్కున చేర్చుకున్నారన్నారు. వారికి ఉప ముఖ్యమంత్రి పదవితో పాటు ఎమ్మెల్సీ, మేయర్ వంటి పదవులు ఇచ్చారన్నారు. ఎమ్మెల్యేలుగా పోటీ చేసే అవకాశం కలిప్ించారన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నక్కపల్లి, ఎస్.రాయవరం మండలాల్లో పలు ముస్లిం గ్రామాల్లోనూ, మసీదుల వద్ద ఎమ్మెల్యే, ఎంపీ నిధులతో తాగునీరు, రోడ్లు వంటి సదుపాయాలు కల్పించామన్నారు. సంక్షేమ పథకాలు అందించామన్నారు. ఓట్ల కోసం అమలు సాధ్యం కాని హామీలు ఇస్తున్న చంద్రబాబును నమ్మొద్దన్నారు.

2014లో ఇలాగే ఇచ్చి మోసం చేశాడన్నారు. కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు శీరం నర్సింహమూర్తి, జెడ్పీటీసీ కాసులమ్మ, వైస్ ఎంపీపీ వీసం నానాజీ, సర్పంచ్ ముస్సీసా, ఎంపీటీసీ గోవిందు, తాజుద్దీన్, పార్టీ నాయకులు కొండ, బంగార్రాజు పాల్గొన్నారు.

బయటకొస్తే నిప్పుల కొలిమే..



నిర్మానుష్యంగా ఉన్న కోటవురట్ల మెయిన్‌రోడ్డు

కోటవురట్ల: సూరీడు భగభగ మండిపోవడంతో వాతావరణ నిప్పుల కొలిమిని తలపించింది. ఆదివారం ఉదయం 9 గంటల నుంచే వాతావరణం వేడెక్కింది. 41 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కావడంతో తీవ్ర వడగాడ్పులు వీచాయి. దీంతో మెయిన్ రోడ్డుతో సహా అన్ని రహదారులు నిర్మానుష్యంగా దర్శనమిచ్చాయి. ప్రజలు ఎండల్లో బయట తిరగకుండా వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు పాటించాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు.

టీడీపీకి మరోసారి బుద్ధి చెప్పండి



మల్లవరంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే గణేష్

మాకవరపాలెం : బూటకపు హామీలతో ఓట్లడగడానికి వస్తున్న టీడీపీకి మరోసారి బుద్ధి చెప్పాలని నర్సీపట్నం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పెట్ల ఉమాశంకర్ గణేష్ సూచించారు. 2019 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఇచ్చిన హామీలను నూరు శాతం అమలు చేసిన వైఎస్సార్‌సీపీని గెలిపించాలన్నారు. మండలంలోని ఎం.నగరం, గిడుతూరు, పి.పి.అగ్రహారం, నారాయణరాజుపేట, బి.ఎస్.పేట, జంగాలపల్లి, బయ్యవరం, కొండల అగ్రహారం గ్రామాల్లో ఉమాశంకర్‌గణేష్ ఆదివారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం ఆశీస్సులతో నర్సీపట్నం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశానని, మరొక్కసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ప్రచారంలో ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, పార్టీ సీనియర్ నేత యర్రాపాత్రుడు, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, సచివాలయ మండల కన్వీనర్ రమణ, నేతలు భద్రాచలం, యూత్ అధ్యక్షుడు శ్రీను, నాయకులు బాలకృష్ణ, నూకన్నాయుడు, శీరంరెడ్డి అప్పలనాయుడు, తాతాజీ, చినబాబు, సూరిబాబు, శ్రీను, పోశపు నాయుడు, అప్పలనాయుడు, కొండబాబు, సత్యనారాయణ, బాబ్జి, సుకల శ్రీను, పోలిరెడ్డి రమణ పాల్గొన్నారు.



బుద్ధదపాడులో ప్రచారం చేస్తున్న కళావతి

గిరిజన గ్రామంలో కళావతి ప్రచారం

గొలుగొండ : ఇచ్చిన మాట ప్రకారం పార్టీలు చూడకుండా పథకాలు అందించిన ఘనత సీఎం జగనన్నదే అని ఇటువంటి గొప్ప వ్యక్తికి మళ్లీ ఫ్యాన్ గుర్తుకి ఓటు వేసి సీఎంగా గెలిపించుకోవాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ సతీమణి కళావతి తెలిపారు. ఆమె పాత మల్లంపేట పంచాయతీలో ఆదివారం రాత్రి ప్రచారం నిర్వహించారు. బుద్ధడపాడు, చంద్రయ్యపాలెం, నిమ్మగెడ్డ, అంటిమానుజోరులు, పోలవరం, కొత్తపాలెం, ద్వారకానగరం, పాతమల్లంపేట గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. అనకాపల్లి ఎంపీ అభ్యర్థిగా బూడి ముత్యాలనాయుడు, నర్సీపట్నం ఎమ్మెల్యేగా పెట్ల ఉమాశంకర్ గణేష్‌ను ఫ్యాన్ గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, ఎంపీపీ మణికుమారి, మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, సచివాలయం కన్వీనర్ల సంఘం అధ్యక్షుడు పాణీ శాంతారామ్, మండల యూత్ పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ నాయుడు, చోద్యం సహకార బ్యాంక్ చైర్మన్ పెద్దిరాజుతో పాటు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనే సీఎం కావాలి

పాయకరావుపేట : మే 13 న జరగబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి, వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, పార్టీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు అన్నారు. గుంటపల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలు యథాప్రకారం కొనసాగాలంటే మరలా ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డినే గెలిపించుకోవాలన్నారు. ప్రచారంలో ఎంపీపీ ఇసరపు పార్వతీ తాతారావు, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, ఎంపీటీసీ పల్లేల రామలక్ష్మి లక్ష్మణ్, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దేవవరపు వెంకటేశ్వరరావు, నాయకులు చక్రవర్తి, రమణ, ధర్మాజీ, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పాయకరావుపేట : మంగవరం గ్రామంలో సర్పంచ్ వంగలపూడి సరస్వతీ రామారావు, పాయకరావుపేట పీఏసీఎస్ చైర్మన్ దేవవరపు రాజేష్ ఖన్నా ఆదివారం ఇంటింటికీ వెళ్లి మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా కంబాల జోగులును, ఎంపీగా బూడి ముత్యాలనాయుడుని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. మాజీ సర్పంచ్ మానేపల్లి సత్యనారాయణ, ఏఎంసీ డైరెక్టర్ నాగేశ్వరరావు, నాయకులు పుత్రరావు, నాగభూషణం, రమణరావు పాల్గొన్నారు.



మంగవరం గ్రామంలో వంగలపూడి రామారావు, దేవవరపు రాజేష్ ఖన్నా ప్రచారం

విద్యార్థులకు అభినందన

పాయకరావుపేట : గుంటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో 10వ తరగతిలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులను వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదివారం అభినందించారు. గట్టెం శ్రీలేఖ 591, కక్కల షర్మిళ 552, గట్టెం లోకేష్ 545, బచ్చల సురేఖ 531 మార్కులు సాధించారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ ఇసరపు పార్వతీ తాతారావు, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, ఎంపీటీసీ పల్లేల రామలక్ష్మి లక్ష్మణ్ తదితరులు విద్యార్థులకు పుష్ప గుచ్ఛాలు అందించి అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు